ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.30.05.2026 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలు చేయడం మానుకొని, అఖిలపక్ష సమావేశాలు, రైతు సదస్సులు నిర్వహించి రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

2. రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ- సర్ వల్ల ఆదివాసీలు, దళితులు, మైనార్టీల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని, దీనిపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

3. రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

4. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ రోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరించింది.

----------------------------

కిషన్ రెడ్డి

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం రాజకీయాలు చేయడం మానుకోవాలని, అఖిలపక్ష సమావేశాలు, రైతు సదస్సులు నిర్వహించి రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ

ప్రజాప్రతినిధులు చేపట్టిన 'రైతు గోస' యాత్ర మొద్దునిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని కదిలించిందని పేర్కొన్నారు. రైతులకు గన్నీ బ్యాగులు, సాయిల్ టెస్టింగ్ కిట్స్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

కేంద్ర, రాష్ట్రాల ఒప్పందం ప్రకారం 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి కేంద్రంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. గత కాంగ్రెస్ హయాంలో కేవలం 3,600 కోట్ల రూపాయల ధాన్యం సేకరణ జరిగితే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో 26 వేల కోట్ల రూపాయల ధాన్యాన్ని సేకరించి రైతుల పట్ల బీజేపీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకుందని స్పష్టం చేశారు.

**(ఎంఎస్ఎం)**

-------------------------------

ధాన్యం-రాంచందర్ రావు

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో �ణ బిజెపి కార్యకర్తల శిక్షణను ప్రారంభించిన విలేకరులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. మొన్నటి వరకు గన్ని సంచులు ఇతర మౌలిక వసతులు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రులు అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా  ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**(పిటిసి, కరీంనగర్ )**

-----------------------------

**సర్ సీఎం**

రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ- సర్ వల్ల లంబాడీలు, ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు  మహిళల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి అవగాహనతో, ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక ఇన్‌ఛార్జులను నియమించాలని నిన్న జరిగిన కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో పేర్కొన్ను.అలాగే, కొందరు ఎమ్మెల్యేలు వ్యక్తిగత ప్రచారానికే పరిమితమై, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇకపై అందరూ పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలంగా ఉండాలన్నారు. తాను  నెలకు మూడు రోజులు కార్యకర్తల కోసం కేటాయిస్తానని స్పష్టం చేశారు.

**(HYD -PTC )**

-----------------------------------

అమరులు-మంత్రి అడ్లూరి

తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ఎప్పటికీ మరవమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యులుగా నియమితులైన కానోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతను నిన్నరాత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.

**(పీటీసీ, యాదాద్రి)**

----------------------------------

నిర్మల్-కలెక్టర్

ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ఈ రోజు లోకేశ్వరం మండలంలోని సాత్ గావ్, నగర్ గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి,  క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా

తక్కువ సమయంలో, తక్కువ మంది హమాలీలతో అధిక పరిమాణంలో ధాన్యం సంచులను అన్‌లోడ్ చేయవచ్చని పేర్కొన్నారు. (పిటిసి నిర్మల్ జిల్లా)

------------------------------

నల్లగొండ-కలెక్టర్

వరి పంట కోత అనంతరం పొలాల్లో ఉన్న వరి కొయ్యలను తగలబెట్టవద్దని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని గిరకబావిగూడెంలో కొందరు రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారనే సమాచారంతో ఎస్పీ శరత్ చంద్ర పవార్, వ్యవసాయ అధికారి శ్రవణ్‌లతో కలిసి స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లిన కలెక్టర్.. వెంటనే ఆ మంటలను ఆర్పివేయించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమి తన సారాన్ని కోల్పోతుందని, పంట దిగుబడి తగ్గిపోతుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నిబంధనలను ఉల్లంఘించి వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల ప్రమాదాలు సంభవిస్తే, అందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**(పీటీసీ నల్లగొండ )**

---------------------------------

ఒపీనియన్

ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన కళాకారిణి, యూట్యూబర్ సబితా వెంకట్ రేడియోపై తనకున్న అనుబంధం గురించి తెలియజేశారు.

**(సౌండ్ బైట్-సబితా వెంకట్)**

**( పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం)**

-----------------------------

జనగామ-కలెక్టర్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఐకేపీ కేంద్రాల నిర్వాహకులను అదేశించారు. లింగాల ఘనపురం మండలంలోని పటేల్‌గూడెం గ్రామ పంచాయతీలో  ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, తదితర అంశాల గురించి ఆరా తీశారు.

**(పీటీసీ, జనగామ జిల్లా)**

---------------------------

సిరిసిల్ల-కలెక్టర్

పొగాకు వాడకం నివారించేందుకు చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్  సంబంధిత అధికారులను ఆదేశించారు. రేపు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై కలెక్టరేట్ లో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ గరీమా అగర్వాల్  ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి నిర్వహించారు.  ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ  పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

**(పిటిసి రాజన్న సిరిసిల్ల జిల్లా)**

-------------------------------

మహబూబాబాద్ *ఎస్పీ

మహబూబాబాద్ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అర్ధరాత్రి వేళ  స్వయంగా ప్రత్యేక గస్తీ నిర్వహించారు. పోలీసు ప్రత్యేక బృందాలతో కలిసి గంజాయి సేవించే అవకాశమున్న ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి విక్రయదారులు, సరఫరాదారులు, వినియోగదారులపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఇప్పటివరకు వంద మందికి పైగా అనుమానితులకు ప్రత్యేక కిట్లతో యూరిన్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. గంజాయి సమాచారం తెలిసిన వారు పోలీసు హెల్ప్‌లైన్ నంబర్ 8712656999కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

(పీటీసీ మహబూబాబాద్ జిల్లా)

--------------------------------

వాతావరణం

రాష్ట్రంలో ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ రోజు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరించింది. అదే సమయంలో నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

(డెస్క్)

------------------------------

మహబూబాబాద్ –రాష్ట్ర అవతరణ ఏర్పాట్లు

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రోటోకాల్ ప్రకారం అతిథులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

(పీటీసీ మహబూబాబాద్ జిల్లా)

--------------------------------

ప్రమాదం

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై నల్గొండ జిల్లా పెదకాపర్తి గ్రామ సమీపంలో ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తున్న రైన్‌బో ట్రావెల్స్ బస్సు ఇంజిన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడాన్ని గమనించిన డ్రైవర్, వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి ప్రయాణికులను కిందికి దించివేశారు.

(పీటీసీ నల్లగొండ జిల్లా)

---------------------------

సిరిసిల్ల-ర్యాంకు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కొయ్యడ గంగాభవాని నిన్న ప్రకటించిన టీజీ ఈసెట్  ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించారు. ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

**(,పిటిసి, రాజన్న  సిరిసిల్ల జిల్లా )**

------------------------------

సిరిసిల్ల-క్రీడలు

రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో జూన్ 1న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12వ మెన్స్, ఉమెన్స్, సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ తెలిపారు. అర్హులైన క్రీడాకారులు, బాలబాలికలు తమ ఆధార్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో ఈ పోటీలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

**(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)**

-----------------------------

హన్మకొండ-క్రీడలు

విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.

**(పీటీసీ వరంగల్ జిల్లా)**

-------------------------------------